RNI-TELTEL/2017/72695

14 ఆగస్టు 2023

శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :160

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

రిషికొండపై నిర్మిస్తున్నది సెక్రటేరియట్ కాదు

వైఎస్సార్‌సీపీ ట్వీట్

రిషికొండపై సచివాలయం కడుతున్నట్లు నిన్న వైసీపీ ట్వీట్

తీవ్ర విమర్శలు రావడంతో ట్వీట్ డిలీట్

అక్కడ చేపట్టినవి ప్రభుత్వ నిర్మాణాలు మాత్రమేనని తాజాగా వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ): విశాఖపట్నంలోని రిషికొండపై చేపడుతున్న నిర్మాణాలపై వైఎస్సార్‌సీపీ క్లారిటీ ఇచ్చింది. రిషికొండపై సెక్రటేరియట్ నిర్మాణం చేపడుతున్నట్లు శనివారం రాత్రి ట్వీట్ చేసిన వైసీపీ.. తీవ్ర విమర్శలు రావడంతో ఆదివారం మరో ట్వీట్ చేసింది. అక్కడ నిర్మిస్తున్నది సచివాలయం కాదని, కేవలం ప్రభుత్వ నిర్మాణాలు మాత్రమేనని చెప్పింది. "ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు విశాఖను పరిపాలనా రాజధానిగా వైఎస్ జగన్ ప్రకటించారు. రిషికొండపై సెక్రటేరియట్ నిర్మాణం చేపడుతున్నారు" అని నిన్న ఓ ట్వీట్‌లో ప్రస్తావించింది. అయితే ఆ తర్వాత ఆ ట్వీట్‌ను తొలగించింది. ఈ ట్వీట్ స్క్రీన్ షాట్‌ను టీడీపీ షేర్ చేసి.. ఎందుకు తొలగించారంటూ ప్రశ్నించింది.

వివరాలు 2లో..

తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల రీషెడ్యూల్ ఖరారు

తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల వాయిదా

నవంబరు 2, 3 తేదీల్లో పరీక్షల నిర్వహణ

వారం రోజుల ముందు ఆన్ లైన్ లో హాల్ టికెట్లు

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల ను ప్రభుత్వం వాయిదా వేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షల రీషెడ్యూల్ ను తాజాగా ఖరారు చేసింది. నవంబరు 2, 3 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనుంది. పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్లను ఆన్ లైన్ లో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వరుసగా పోటీ పరీక్షలు నిర్వహిస్తుండడంతో, తాము ఏ పరీక్షలకూ సరిగా సన్నద్ధం కాలేకపోతున్నామని తెలంగాణలోని నిరుద్యోగ అభ్యర్థులు వాపోతున్నారు. అందుకే గ్రూప్-2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని గత కొంతకాలంగా పోరాడుతున్నారు. ఇటీవల టీఎస్ పీఎస్ సీ ముట్టడి కూడా చేశారు. ఈ సందర్భంగా ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో, సీఎం కేసీఆర్

వివరాలు 2లో..

కాంగ్రెస్‌లోకి చంద్రశేఖర్

ఇంటికి వెళ్లి ఆహ్వానించిన టీపీసీసీ చీఫ్

లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డ సీఎం కేసీఆర్

కాంగ్రెస్ రాగానే రూ.2 లక్షల రుణమాఫీ

రైతులు రూపాయీ చెల్లించొద్దు: రేవంత్

బీజేపీ, బీఆర్‌ఎస్‌ది ఫెవికాల్ బంధమే



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీజేపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ కాంగ్రెస్‌లో చేరనున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదివారం చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. ఈ భేటీలో చంద్రశేఖర్‌కు కాంగ్రెస్‌లో ఎలాంటి స్థానం కల్పించనున్నారు, వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న అవకాశాల గురించి వారి మధ్య చర్చకు వచ్చింది. ఈ నెల 18న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. దళితుల భూములను రకరకాల రూపాల్లో 35 లక్షల ఎకరాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం దోచుకుందని, ప్రభుత్వమే కబ్జాకోరుగా మారి భూములను అమ్ముకుంటోందని ధ్వజమెత్తారు. బీజేపీ,. బీఆర్ఎసది ఫెవికాల్ బంధమేనని, ఈ విషయంలో ఎటువంటి అనుమానాలూ లేవని అన్నారు. చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించారని తెలిపారు. ఆ తరువాత బీజేపీ మాటలు నమ్మి ఆ పార్టీలో

వివరాలు 2లో..

తిరుమల నడకదారుల్లో మధ్యాహ్నం 2 తర్వాత పిల్లలకు నో పర్మిషన్

అలిపిరి నడకదారిలో చిన్నారి లక్షితపై చిరుత దాడి

తలభాగం తినేసిన స్థితిలో చిన్నారి మృతదేహం లభ్యం

కీలక చర్యలు తీసుకుంటున్న టీటీడీ

నడకదారుల్లో పిల్లల ప్రవేశంపై ఆంక్షలు

ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 వరకే 15 ఏళ్ల లోపు పిల్లలకు అనుమతి

వివరాలు 2లో..

OM NAMO VENKATESAYA
శ్రీవారి మెట్టు నడక మార్గం మొదలు
మొత్తం మెట్లు: 2388
తిరుమలకు దూరం - 2.1 కి.మీ.
Srivari Mettu Footpath Starting Point
Total Steps : 2388
Distance to Tirumala - 2.1 km

దేశానికి వాళ్లే అసలైన యజమానులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): :మన ఆదివాసీలే ఈ దేశానికి అసలు యజమానులని, ఈ దేశంలోని అసలు యజమానులకు భూమి, అడవులపై హక్కులు కల్పించి, వారు కోరుకున్నది చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు.

వివరాలు 2లో..

ఆ సీఎంకు చదువు రాదు..

ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కు ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కు మధ్య విబేధాలు ఉన్నాయన్న సంగతి తెలిసిందే . చాలా సందర్భాల్లో ప్రశాంత్ కిషోర్ బీహార్ సీఎంపై విమర్శలు చేశారు. తాజాగా మరోసారి నితీశ్ కుమార్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు ప్రశాంత్ కిశోర్.

వివరాలు 2లో..

మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్

ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిండు

నెలరోజుల్లోనే రైతుల రుణాలు మాఫీ చేస్తాం

ఇబ్రహీంనగర్‌లో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

Dr. A. Sanjana Re
D/
ay Bh Red

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రతి సందర్భంలోనూ ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడినపుడు 'రాష్ట్రం వచ్చుడో, కేసీఆర్ చచ్చుడో', 'అయితే జైత్రయాత్ర, లేదంటే నా శవయాత్ర' అని ప్రాణాలకు తెగించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం

వివరాలు 2లో..

టమాటా:39!

హైదరాబాద్ రైతుబజార్‌లో కిలో ధర

బహిరంగ మార్కెట్‌లో రూ.50-60 వరకు..

సగానికి తగ్గిన పచ్చిమిర్చి రేటు

ఊపిరి పీల్చుకుంటున్న కొనుగోలుదారులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): టమాటా ధర కొండ దిగుతోంది. హైదరాబాద్‌లో ఒకానొక దశలో కిలో రూ.180 వరకూ వెళ్లిన ధర.. ప్రస్తుతం ప్రజలు ఊపిరి పీల్చుకునే స్థాయికి చేరింది. నగరంలోని రైతు బజార్‌లో ప్రస్తుతం లోకల్, హైబ్రిడ్ రకాల టమాటా కిలో రూ.39కి దొరుకుతోంది. రిటైల్ దుకాణాలు, కాలనీల్లో కిలో రూ.50-60కి విక్రయించారు. రానున్న రోజుల్లో ధర మరింత తగ్గుతుందని మార్కెటింగ్ అధికారులు చెబుతున్నారు.జూన్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీసగఢ్‌లో సాగు చేసిన టమాటా

వివరాలు 2లో..

చిరంజీవి ఇల్లు ఎక్కడ కట్టారు?

- ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిర్మాణాలు చేపడుతుంటే ఇబ్బంది ఏంటన్న అమర్నాథ్
- రిషికొండపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపాటు
- గీతం యూనివర్సిటీ ఆక్రమణలు కనిపించలేదా? అని ప్రశ్న
- పవన్ ప్రసంగంలో విషయం ఉండదు కానీ విషం కక్కడమే ఉంటుందని విమర్శ

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిర్మాణాలు చేపడుతుంటే ఆయనకేం ఇబ్బంది అని ప్రశ్నించారు. ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పవన్ ప్రసంగంలో విషయం ఉండదు కానీ విషం కక్కడం మాత్రమే ఉంటుందన్నారు ఆదివారం ఉదయం మీడియాతో అమర్నాథ్ మాట్లాడుతూ.. గీతం కాలేజీ

కాంగ్రెస్‌లోకి చంద్రశేఖర్

- మొదటి పేజి తరువాయి

చేరారని, కానీ.. వాస్తవాన్ని గుర్తించి ఆ పార్టీకి రాజీనామా చేశారని చెప్పారు. కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణలో భాగంగా చంద్రశేఖర్‌ను తాము పార్టీలోకి ఆహ్వానించగా, ఆయన సూత్రప్రాయంగా అంగీకరించారని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని కట్టడి చేయని కేంద్రం..

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కల్వెక్షన్ల ప్రభుత్వాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించిందని మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ ఆరోపించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ని మార్చడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని తెలిపారు. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపం చెంది ఆ పార్టీకి రాజీనామా చేశానని చెప్పారు. మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. చంద్రశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాలన్న టీపీసీసీ అధ్యక్షుడి నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పార్టీ విజయానికి తామిద్దరం కలిసి పనిచేస్తామని, ఏ విషయంపై అయినా ఇద్దరం చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాగా, వికారాబాద్ నియోజకవర్గంలో నిన్నటిదాకా రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగిన మాజీమంత్రులు చంద్రశేఖర్, ప్రసాద్‌కుమార్‌ల చేతులను మీడియా సమక్షంలో రేవంత్‌రెడ్డి కలిపారు. ఇదిలా ఉండగా.. కొల్లాపూర్, మహేశ్వరం నియోజకవర్గాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వంపై తిరగబడి తరిమికొడదామని, ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని అన్నారు. రైతులు బ్యాంకులకు ఒక్క రూపాయి రుణం కూడా కట్టొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని ప్రకటించారు. దీంతోపాటు ఏడాదిలోగా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు.

కూకట్‌పల్లి టికెట్ ఇవ్వండి: మురళీకృష్ణ

వెంకటరమణ ట్రావెల్స్ అధినేత, సినీ నిర్మాత మేడికొండ వెంకటమురళీకృష్ణ ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి టికెట్‌ను తనకు కేటాయించాలని కోరారు. సెటిలర్లు ఎక్కువగా ఉన్న కూకట్‌పల్లి నియోజకవర్గంలో తన గెలుపు సునాయాసమన్నారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని రేవంత్ తనకు హామీ ఇచ్చినట్లు ఆదివారం వెంకటమురళీ కృష్ణ తెలిపారు.

చిరంజీవి ఇల్లు ఎక్కడ కట్టారు?

- మొదటి పేజి తరువాయి

ఆక్రమణలపై పవన్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. రిషికొండకు వెళ్లిన పవన్.. ఫేస్ లెఫ్ట్ టర్న్ చేసి ఉంటే గీతం కాలేజీ కనిపించేదని అన్నారు. చంద్రబాబు బంధువు భరత్ చేసిన 43 ఎకరాల భూకబ్జా ఆయనకు కనబడలేదా? అని ప్రశ్నించారు.

“రిషికొండపై గతంలో ప్రభుత్వానికి చెందిన రిసార్ట్స్ ఉండేది. అక్కడ రిసార్ట్స్ మరమ్మతులకు గురి కావడంతో కొత్త భవనం నిర్మాణం జరుగుతోంది. పక్కనే ఉన్న రామానాయుడు స్టూడియో, వెంకటేశ్వర స్వామి ఆలయం, ఐటీ హిల్స్, వెల్‌నెస్ సెంటర్లు వంటివన్నీ కొండలపైనే కట్టారు. వాటిని ఎందుకు తప్పు పట్టడం లేదు?” అని పవన్‌ను గుడివాడ అమర్నాథ్ నిలదీశారు. రామోజీ స్టూడియోను కొండలపై కట్టలేదా?జూబ్లీహిల్స్‌లో చిరంజీవి ఇల్లు ఎక్కడ కట్టారు? కొండ మీద కాదా? అని ప్రశ్నించారు. రిషికొండలో ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం కోసం అన్ని అనుమతులతో నిర్మాణం జరిగితే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

రిషికొండపై నిర్మిస్తున్నది సెక్రటేరియట్ కాదు

- మొదటి పేజి తరువాయి

దీంతో స్పందించిన వైఎస్సార్‌సీపీ.. “మా అధికారిక ట్విట్టర్ ఖాతాలో రుషికొండపై సెక్రటేరియట్ నిర్మాణాలు జరుగుతున్నట్టుగా నిన్న చేసిన ట్వీట్‌లో పొరపాటున పేర్కొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిర్మాణాలు చేస్తున్నట్టుగా దీన్ని పరిగణనలోకి తీసుకోగలరు” అని పేర్కొంది.

“మానవ తప్పిదాలు అనేవి సహజంగానే జరుగుతుంటాయి. అలాగే ఇది కూడా జరిగింది. దానిపై ప్రజలకు తిరిగి వివరణ ఇవ్వడం జరిగింది. ఒక తప్పిదం జరిగితే అది జరిగింది అని ఒప్పుకుని, దానిని ప్రజలకు వివరించి చెప్పే దమ్ము ధైర్యం మాకు ఉంది” అని వివరణ ఇచ్చింది.

న్యాయవాదులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలి....

తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ డిమాండ్..

హైదరాబాద్ ఆగష్టు 13(శుభ తెలంగాణ)బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ మరియు తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ భత్తుల కృష్ణ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు న్యాయవాదులకు ప్రాతినిధ్యం కల్పించి పోటీ చేసే విధంగా ఉండాలని, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో కూడా వీరి ప్రాధాన్యతను గుర్తించాలని అన్నారు. మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి నాయకులు న్యాయవాదులుగా చేశారు. ప్రస్తుత పార్లమెంట్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం గల అన్ని రాజకీయ పార్టీలు న్యాయవాదులను డాక్టర్లను, విద్యావేత్తలను, సామాజికవేత్తలను, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కాని రౌడీలు, గుండాలు, రియల్ ఎస్టేట్లో కబ్జాదాలను ప్రోత్సహిస్తూ దేశ మరియు రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ నాయకులు నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గొప్ప గొప్ప నేతలు న్యాయవాద వృత్తి నుంచే వచ్చారని, తెలంగాణ కోసం తమ మేధా సంపత్తిని అందించారని అన్నారు.ఇప్పటికైనా యువ నాయకులు న్యాయ కోవిదులు రాజకీయాల్లో ప్రవేశించి రాష్ట్రాన్ని దేశాన్ని ప్రగతివైపు ప్రయాణించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో నేటికి ఆమోదించబడే బిల్లులు ప్రజలకు ఇబ్బందికరంగా మారే పరిస్థితి నెలకొంటుందని వివిధ రకాలుగా వారికి భవిష్యత్తులో వారికి ఉన్న హక్కులను కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుందని కాబట్టి న్యాయవాదులను కనుక నాయకుడిలా ఎన్నుకుంటే ప్రజలకు సరైన పాలన, మంచి ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని అన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా న్యాయవాదులు కృషి చేస్తారని అన్నారు. ఇకమీద జరగబోయే అన్ని ఎన్నికల్లో లాయర్లకు కచ్చితంగా అవకాశాలు కల్పిస్తే వారు మెరుగైన సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సామూల్ రోలిన్, జగదీష్ యాదవ్, హైకోర్టు అడ్వకేట్ కోఆర్డినేటర్ వెంకటేష్ ఇంద్రపల్లి, సంపత్ కుమార్ గౌడ్, ఓం ప్రకాష్ యాదవ్,ఆర్.సుదర్శన్ నేత , రామా రావు, తదితరులు పాల్గొన్నారు

ఏపీ విషయంలో జోక్యం చేసుకోండి.. రాష్ట్రపతికి చంద్రబాబు లేఖ

ఆంధ్రప్రదేశ్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని తెలుగు దేశం పార్టీ చీఫ్ చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రపతి జోక్యం చేసుకో వాలని, తన విశేషాధికారాలతో పరిస్థితిని చక్కదిద్దాలని ప్రెసిడెం ట్ ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలకు ఆయన లేఖ రాశారు. తొమ్మిది పేజీల ఈ సుదీర్ఘ లేఖలో జగన్ పాలనలో ఏపీ ప్రజలు, ప్రతిపక్ష నేతలు ఎదుర్కొంటున్న పరిస్థితులతో పాటు రాజ్యాంగ సంస్థలపై దాడులను చంద్రబాబు ప్రస్తావించారు. జగన్ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న తర్వాత ఏపీలో
హింస, అరాచకం, మానవ హక్కుల ఉల్లంఘనలు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తూ జగన్ సర్కారు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. మతిస్థిమితంలేని వ్యక్తిగా జగన్ తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని లేఖలో విమర్శించారు.

దాడులు చేసి తప్పుడు కేసులు..

ఇటీవల చిత్తూరులో పర్యటిస్తుండగా తనపై దాడి జరిగిందని, పోలీసులు తనపైనే కేసు పెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను లేఖలో వివరించారు. జగన్ పాలనలో తనపై జరిగిన దాడుల వివరాలను ఏకరువు పెట్టారు. ఈ దాడులపై సీబీఐ విచారణ జరిపించాలని రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ప్రజావేదిక కూల్చివేత, రాజధాని విధ్వంసం, న్యాయమూర్తులు, కోర్టులపై సోషల్ మీడియా ద్వారా దాడులు, ఎస్ఇసి, ఏపీపీఎస్సీ చైర్మన్ లపై వేధింపులు, దేవాలయాలపై దాడులు, శాంతి భద్రతలు, గంజాయి అమ్మకాలు, దొంగ ఓట్ల రాజకీయాలు, మహిళలు, దళిత గిరిజన మైనారిటీ బలహీన వర్గాలపై దాడులు, అక్రమ కేసులు, మీడియాపై దాడులు వంటి పలు అంశాలను చంద్రబాబు తన లేఖలో ప్రస్తావించారు. వీటికి సంబంధించి 75 పేజీల అనుబంధ డాక్యుమెంట్ ను లేఖకు జతచేశారు.

లేఖలోని ప్రధాన అంశాలు..

- 2019 మేలో అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తన ‘విధ్వంసక పాలన’ను ఆవిష్కరించారు. ప్రజల సొమ్ముతో కట్టిన ‘ప్రజా వేదిక’ని కూల్చివేశారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధాని అమరావతిని వినాశకర నిర్ణయాలతో నాశనం చేశాడు.

- జగన్ నిర్ణయాల వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇప్పటికీ సొంత రాజధాని లేకుండా పోయింది. మూడు రాజధానులంటూ ముఖ్యమంత్రి తన పంతం కోసం మండలిని రద్దు చేసేందుకు సిద్ధమయ్యారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను వివిధ మార్గాలతో తప్పించుకుంటున్నాడు. ఇందుకోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నాడు. తన పార్టీ క్యాడర్ తో సోషల్ మీడియాలో న్యాయ వ్యవస్థ, న్యాయమూర్తులపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నాడు. దీనిపై న్యాయవ్యవస్థ సీబీఐ విచారణకు ఆదేశించింది.
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్‌ను, డిప్యూటేషన్‌లో కొనసాగుతున్న కేంద్ర అధికారులను జగన్ ప్రభుత్వం తీవ్రంగా వేటాడుతోంది. దీంతో కోర్టులు పలు సందర్భాల్లో బాధిత అధికారులకు అండగా నిలిచాయి. అప్పటి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ (%బాజుజ%) తన భద్రత కోసం భారత ప్రభుత్వాన్ని సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరక్షరాస్యులను సైతం పట్టభద్రులుగా నమోదు చేసుకున్న తీరు ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి ఏ స్థాయిలో వక్రీకరిస్తారనడానికి ఉదాహరణ.
- ఓటర్ల నమోదులో నిమగ్నమైన ఉద్యోగులను ముఖ్యమంత్రి జగన్ భయభ్రాంతులకు గురిచేస్తూ ఎన్నికల ప్రక్రియను తారుమారు చేస్తున్నాడు. ఈ తప్పుడు పనులు చేయడానికి ‘వాలంటీర్లను’ సైతం వాడుకుంటున్నారు. వాలంటీర్ల ద్వారా రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి వ్యక్తిగత డేటాను సేకరించారు. ఎన్నికల సమయంలో బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ కోసం ఈ డేటాను ఉపయోగించుకునే అవకాశం ఉంది.
- హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవారి విషయంలోనూ జగన్ సర్కారు వింత పోకడకు తెరతీసింది. టీటీడీ బోర్డు చైర్మన్ గా హిందూయేతర వ్యక్తిని ముఖ్యమంత్రి జగన్ పలుమార్లు నియమించారు.
- వైసీపీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు రాష్ట్రంలోని 250 కుపైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. వక్ఫ్ బోర్డు ఆస్తులు, చర్చి ఆస్తులు అన్యాక్రాంతం కావడం సర్వసాధారణంగా మారింది.
- జగన్ పాలనలో ప్రజల జీవితాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. అధికార పార్టీకి చెందిన ఎంపీ భార్య, కొడుకు కిడ్నాప్ జరిగినా రెండు రోజుల తర్వాత కానీ బయటపడలేదు. బాపట్ల జిల్లాలో 14 ఏళ్ల పాఠశాల బాలుడు యు.అమర్‌నాథ్ తన సోదరిని గూండాలు లైంగికంగా వేధించడాన్ని ప్రశ్నించినందుకు సంఘ వ్యతిరేక వ్యక్తులు పట్టపగలు ఆ విద్యార్థిని సజీవ దహనం చేశారు.
- వైసీపీ శాసన మండలి సభ్యుడు అనంత్ బాబు తన కారు డ్రైవర్‌ను హత్య చేసి, డ్రైవర్ మృతదేహాన్ని వారి ఇంటి గుమ్మం వద్ద పడేసి వెళ్లాడు. రాష్ట్రంలో ‘లా అండ్ ఆర్డర్’ అనేది ఎక్కడా కనిపించడం లేదు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ వర్గాల వారు రాష్ట్ర ప్రభుత్వ క్రూరత్వానికి బలి అవుతున్నారు.
- నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో సీనియర్ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ను వేటాడి, చిత్రహింసలు పెట్టి, వేధింపులకు గురిచేయడం చివరకు అతని మరణానికి దారితీసింది. కోవిడ్ సమయంలో పీపీఈ కిట్ లను అడగడమే డాక్టర్ సుధాకర్ నేరం అయ్యింది. పోలీసులు సుధాకర్ ను అరెస్టు చేసి మానసిక రోగి అంటూ ముద్రవేసి ఆసుపత్రిలో చేర్చారు. అధికారుల వేధింపులు చివరకు డాక్టర్ సుధాకర్ అకాల మరణానికి దారితీశాయి.
- జగన్ ను వ్యతిరేకించిన వారు హింసకు గురవుతున్నారు. సొంత పార్టీకి చెందిన ఎంపీ రఘురామకృష్ణరాజును పోలీసు కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారు. ఈ హింసను ముఖ్యమంత్రి వీడియో కాల్ ద్వారా లైవ్ చూశారని కూడా తెలుస్తోంది.

టమాటాః39!

- మొదటి పేజి తరువాయి

పంట దెబ్బతింది. దీంతో ఆయా ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు దిగుమతి అయ్యే టమాటా రేట్లను కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు ఇష్టారాజ్యంగా పెంచేశారు. జనవరి నుంచి మార్చి వరకు కిలో టమాటా ధర రూ.10-20 మాత్రమే ఉండేది. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల దిగుమతి తగ్గిందంటూ రేట్లను భారీగా పెంచేశారు. ఏప్రిల్‌లో కిలో రూ.35 ఉన్న టమాటా రేటు జూలైకి వచ్చేసరికి రూ.150 దాటింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కొద్ది రోజుల క్రితం రూ.180కి కూడా విక్రయించారు. రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న కొందరు కమీషన్ ఏజెంట్లు కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను నిలువునా దోచుకున్నారు. అయితే వర్షాలు సాధారణ స్థితికి చేరుకోవడంతో పాటు కొత్త పంట చేతికి రావడంతో టమాటా ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. టమాటాతోపాటు ఆకాశన్నంటిన పచ్చిమిర్చి ధర సైతం అదుపులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం రిటైల్ దుకాణాల్లో కిలో రూ.100 పలికిన మిర్చి రేటు ఆదివారం రూ.60కి చేరింది. అదే రైతుబజార్‌లో రూ.50 ఉండడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

ఇబ్రహీంనగర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్ రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో ఉచిత కరెంట్ అంటూనే ఎడాపెడా కోతలు విధించే వారని, గంటగంటకూ ట్రిప్ అయ్యేదని ఎద్దేవా చేశారు. కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులు నరకం అనుభవించారని గుర్తు చేశారు. నీళ్లకు, కరెంటుకు ఢోకా లేకుండా మూడు పంటలు పండించేలా చేస్తున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని తెలిపారు. దేశమంతటా కరెంటు కోతలుంటే, తెలంగాణలోని ప్రతి పల్లెకూ 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోపు రైతులకు లక్ష రూపాయల రుణం మాఫీ చేస్తామని స్పష్టం చేశారు.

గొప్ప వైద్యులుగా ఖ్యాతి గడించాలి

గ్రామీణ ప్రాంతాల్లో గొప్ప వైద్యులుగా ఖ్యాతి సంపాదించుకోవాలని వైద్యప ట్టాలు పొందిన వారికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీషరావు సూచించారు. సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ మైదానంలో నిర్వహించిన 2017 వైద్య విద్యార్థుల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీ సీట్లను 1,183 నుంచి 2,890 సీట్ల వరకు పెంచామ న్నారు. వైద్యరంగంలో తెలంగాణ రెండో స్థానంలో ఉం దని, విదేశీయులు కూడా వైద్యం కోసం హైద్రాబాద్‌కు వస్తున్నారని ఆయన చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా గాంధీలో వైద్యం అందుతోందని, త్వరలోనే అవయవాల మార్పిడి కేంద్రాన్ని కూడా గాంధీకి తీసుకొస్తామని తెలిపారు.

తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల రీషెడ్యూల్ ఖరారు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర సీఎస్ శాంతికుమారికి ఆదేశాలు ఇచ్చారు. టీఎస్ పీఎస్ సీతో చర్చించి గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సీఎం ఆదేశాలతో టీఎస్ పీఎస్ సీ వర్గాలతో శాంతికుమారి చర్చలు జరిపారు. అనంతరం, గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. వాస్తవానికి, ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రూప్-2 పరీక్షలు ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్ణయించాల్సి ఉంది.

దేశానికి వాళ్లే అసలైన యజమానులు

- మొదటి పేజి తరువాయి

పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్ధరించిన తర్వాత తొలిసారి తన సొంత నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో రాహుల్ గాంధీ ఇవాళ రెండోరోజు పర్యటిస్తున్నారు. వయనాడ్‌లోని కేన్సర్ సెంటర్‌లో హెచ్‌టీ కనెక్షన్‌ను రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆదివాసీలను వనవాసీలుగా పిలుస్తూ వారిని కేవలం అడవులకే బీజేపీ పరిమితం చేయాలనుకుంటోందని, ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. ఈ భూములకు నిజమైన యజమానుల హోదాను కల్పించడం లేదన్నారు. ఆదివాసీల భూములను గుంజుకుని పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టాలనుకుంటోందని ఆరోపించారు. ఆదివాసీలు అంటే భూమి పుత్రులని, అడవి భూములు ఆదివాసులకే చెందుతాయని తెలిపారు. ఆదివాసీలంటే జ్ఞానానికి ప్రతిబింబమని, పర్యావరణాన్ని కాపాడే యోధులు అని కొనియాడారు.

ఆ సీఎంకు చదువు రాదు..

- మొదటి పేజి తరువాయి

నితీశ్ కుమార్ కేవలం 9వ తరగతి మాత్రమే చదివారన్నారు పీకే. ఇక ముందూ కూడా ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు బాధ్యత గల సీఎం పదవిలో ఉండి కూడా బీహార్‌లో నిరక్షరాస్యత మరింత పెరగాలని కోరుకుంటున్నారని ఆరోపించారు. నిరక్షరాస్యులైతే చదువురాని తనకే ఓట్లేస్తారనేది నితీశ్ ఆలోచన అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి నితిశ్ ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, బీహార్ కూలీల రాష్ట్రంగా మారిపోవడానికి నితిశ్ కుమారే కారణమని మండిపడ్డారు. ఆయనకు అనేక విషయాలపై అవగాహన తక్కువని కావాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రశ్నించండని మీడియా ప్రతినిధులకు సూచించారు. ఆయన తప్పకుండా దానికి సమాధానాన్ని దాటవేస్తారని ధీమా వ్యక్తం చేశారు ప్రశాంత్ కిషోర్.

తిరుమల నడకదారుల్లో మధ్యాహ్నం 2 తర్వాత పిల్లలకు నో పర్మిషన్

తిరుమల నడక మార్గంలో భక్తుల భద్రత విషయమై టీటీడీ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో మధ్యాహ్నం 2 గంటల తరువాత 15 సంవత్సరాల లోపు పిల్లలను అనుమతించమని టీటీడీ అధికారులు తెలిపారు. సాయంత్రం 6 గంటల తరువాత రెండో ఘాట్ రోడ్డులో బైక్ లను నిషేధించారు. అలిపిరి నుంచి గాలి గోపురం 7వ మెట్టు వద్ద చిరుత సంచరించినట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఐదు ప్రాంతాల్లో చిరుత తిరుగుతున్నట్లు ఆనవాళ్లను గుర్తించామని అటవీ అధికారులు తెలిపారు. దర్శనానికి నడక దారిలో వెళ్తున్న భక్తుల భద్రత విషయంలో కీలక ఆంక్షలు విధించింది. అలిపిరి%--%తిరుమల మార్గంలో ఇకపై వంద మంది భక్తులను ఒక్కో బృందంగా దర్శనానికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. వారికి రక్షణగా ముందు వెనుక రోప్ ను, సెక్యూరిటీ గార్డులను కూడా ఏర్పాటు చేసింది. ఆరేళ్ల చిన్నారిపై దాడి చేసిన చంపిన చిరుతను పట్టుకునేందుకు సంబంధిత అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక మృతదేహం లభించిన ప్రాంతాన్ని టీటీడీ నూతన చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పరిశీలించారు.

నడిగడ్డ తాండ లో స్థానికంగా నివసిస్తున్న వారిని కులం పేరుతో బెదిరింపులు

గిరిజన సంక్షేమ సంఘం భవనము

శుభ తెలంగాణ : నడిగడ్డ తాండ లో స్థానికంగా నివసిస్తున్న గిరిజనులపై బీజేపీ నాయకులు యోగానందు మాపై కక్ష సాధించేందుకు స్థానీకం గా ఉండే అనుచరులతో బయటి నుంచి కొందరు రౌడీ మూకలను తాండా లోనికి తీసుకువచ్చి ఇక్కడ ఉండే స్థానిక లంబాడి (గిరిజనులు) లను కులాల పేరుతో దూశిస్తూ తాండా నాయకులను మహిళ లను బయపెడుతున్నారు,

ఈ విషయం పై శేరిలింగంపల్లిలో ఉన్న రాజకీయ నాయకులకు ,మానవ హక్కుల సంఘాలు,ప్రజా సంఘాలు మాకు రక్షణ కల్పించగలరని నమస్కరించి వేడుకొంటున్నాము.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు.చోద్యం చూస్తున్న అధికారులు.

శుభ తెలంగాణ :నిబంధనలకు విరుంధగా అక్రమ నిర్మాణాలు కొంపల్లి మున్సిపాలిటీలో దర్శనం ఇస్తున్నాయి.మున్సిపాలిటీ కి కూతవేటు దూరంలో ఉన్నకూడా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం ఈ నిర్మాణం కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది.ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణ దారులు నిర్మాణాలను కడుతున్నారు.కింద ఉన్న నిర్మాణమే పగ్గులు ఉన్న వాటిని లెక్కచేయకుండా పైన మరో నిర్మాణం రానున్న రోజుల్లో ప్రమాదానికి దారితీస్తుందని పలువురు ఆవేదనతో తెలిపారు.ఈ నిర్మాణంకి అనుమతులు ఉన్నాయా........? ఉంటే ఎలా ఇచ్చింది ఎవరని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

శ్రమదానంతో రోడ్డు పనులు చేసుకున్న స్టాలిన్ నగర్ వాసులు

శుభ తెలంగాణ :స్టాలిన్ నగర్ లో సంవత్సర క్రితం రోడ్డు వేసి ప్రధాన మార్గంలో రోడ్డు వేయకుండా వదిలేసిన భాగంలో రాకపోకలకు ప్రజలు వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్పందించకపోవడంతో బస్తీ వాసులే కావలసిన సిమెంటు,కంకర,ఇసుక కావలసిన ఆర్థిక నిది సమకూర్చుకొని యువకులు, పెద్దలు కలిసి కాలనీలోకి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గాన్ని శ్రమదానంతో బాగు చేసుకున్నారు. స్టాలిన్ నగర్ ఏర్పాట్లో భాగంగా రోడ్ల అనేక సమస్యలను సమిష్టిగా అందరము కలిసి సమాధానంతో ఐక్యమత్యంగా బాగు చేసుకున్నామని, అదే ఐక్యమత్యంతో ఈ రోడ్డు మార్గాన్ని బాగు చేసుకున్నామని తెలియజేశారు.సమస్య కళ్ళముందున్న అధికారులకు అనిపిస్తున్న స్పందించకపోవడం సరైంది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

లయన్స్ - ఉచిత రక్త నాళాల వైద్య పరీక్ష శిబిరం

LIONS CLUB
LIONS INTERNATIONAL
DIST-316
CHILAKALURIPET
మెగా రక్త నాళాల వైద్య శిబిరం
+91 9100560216, 7337321906, 9908760544

శుభ తెలంగాణ పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 14: లయన్స్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, లయన్స్ మహిళా ఏషియన్ వాస్కర్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్త నాళాల వైద్య పరీక్ష శిబిరం స్థానిక ఆర్ వి యస్ సి వి యస్ హైస్కూల్ నందు ఉ.10 గం.ల నుండి సా.5 గం.ల వరకు 150మంది చర్మవ్యాధి, రక్తనాళాల సంబంధిత పేషెంట్ లను చెకప్ చేసి 30 మంది కి ఆపరేషన్ కు ప్రిపేర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రావికింది మణి అధ్యక్షత వహించగా, జోన్ చైర్మన్ లయన్ నక్కా కోటేశ్వరమ్మ ప్రసంగిస్తూ ఈ శిబిరంలో చేస్తున్న పరీక్షలు హాస్పిటల్ కి వెళ్లి చేయించుకోవాలంటే ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకొన్నదని, 4500/- విలువ గల పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుంది అని ఈ సదవకాశాన్ని యావన్మంది ఉపయోగించుకోవాలని తెలిపారు. ఏషియన్ వ్యాస్కర్ హాస్పిటల్ డా. అనిల్, డా. శ్రీ ప్రమోద , పిఆర్ఓ నవీన్ వ్యాధులకు సంబంధించి తగిన సూచనలు చేయడం జరిగింది. అసిస్టెంట్ మేనేజర్ షేక్ అలీమ్ అహ్మద్ పేషెంట్ల లకు సంబంధించి ఎలాంటి డౌట్ ఉన్నా సెల్ నెం. 7673942005 నం.కి కాంటాక్ట్ చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని క్యాబినెట్ గవర్నర్ ఎడ్వైజర్ లయన్ చుక్కా విన్సెంట్ పాల్, జోన్ చైర్మన్ లయన్ పోలిశెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లయన్ యక్కల దేవేంద్ర రాజేష్, లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ లీలా రాణి, ట్రెజరర్ వినుకొండ విజయలక్ష్మీ, జా. ట్రెజరర్ లయన్ యక్కల ప్రసన్న రాజేశ్వరి పర్యవేక్షించారు.

దళిత సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేని పాలకులు

శుభ తెలంగాణ కనిగిరి ఆగస్ట్13:దళితుల సమస్యలు పరిష్కరించటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే దళితులను చూస్తున్నారని వక్తలు అభిప్రాయపడినారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో కనిగిరి సుందరయ్య భవనంలో కెవిపిఎస్ నాయకులు కత్తి ఏవో అధ్యక్షతన 77 ఏళ్ల స్వాతంత్రం దళితుల అభివృద్ధి అను అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోసిపాతల రవికుమార్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషిని పాలకులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు దాడులు హత్యలు, హత్యాచారాలు నేటికీ కొనసాగటం సిగ్గుచేటు అన్నారు దళిత హక్కుల వేదిక నాయకులు గోన దానయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సక్రమంగా అమలు జరగటం లేదని నిధులు మొత్తం నవరత్నాలకు డైవర్ట్ చేసినారని దళితుల అభివృద్ధికి ప్రభుత్వం మోకాలు అడ్డుతుందన్నారు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కూడలి దశరథ కటికల ఆగస్టు లు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ ప్రమాదాన్ని అడ్డుకోవడంలో రాష్ట్ర పాలకులు వైఫల్యం చెందినారని ఆవేదన వ్యక్తపరిచారు సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ దళిత ఉద్యోగ కార్మికులకు రక్షణ కరువైందన్నారు డివైఎఫ్ఐ నాయకులు కెసిరామయ్య పగడాల చక్రిలు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని దళిత యువత యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక అసమాన తల నుండి సామాజిక సమాధాతల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే ఖాదర్ వలీ మాట్లాడుతూ దళిత గిరిజన మైనార్టీలపై బిజెపి వాటి అనుబంధ సంస్థల దాడులు పెరిగాయని కేంద్రంలో బిజెపి చేసే దుర్మార్గాలను రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అండగా నిలబట్టం సిగ్గుచేటు అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చే41సి ఆర్ పి సి చట్టాన్ని రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ పై దాడులు హత్యలు స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి దళిత ప్రజా సంఘాల కు కమిటీలు ప్రార్థన నిత్యం కల్పించాలని వివక్ష అంటరానితనంపై ప్రభుత్వమే ప్రచార క్యాంపియన్ నిర్వహించాలని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మతోన్మాద బీజేపీ మనువాద శక్తులు రాజ్యాంగంపై చేస్తున్న దాడులను తిప్పి కొట్టాలని దళితులకు ప్రత్యేక స్మశాన జీవో1235 ప్రతి గ్రామంలో అమలు చేయాలని నిర్బంధపు ఉచిత విద్య హక్కు చట్టం ప్రకారం దళితపేటలో విద్యార్థులు చదువుకోవడానికి మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం ప్రకారం దారి మళ్లించిన నిధులను తిరిగి కేటాయించి దళితపేటలో మౌలిక వసతులు ఏర్పాటు చేసే అభివృద్ధి చేయాలని ప్రతి దళితునికి 3సెంట్ల ఇంటి స్థలం,3 ఎకరాల వ్యవసాయ భూమి పక్కా గృహం నిర్మాణం కై ఐదు లక్షలకు పెంచి ఇవ్వాలని కోనే రంగారావు సిఫార్సులు అమలు చేయాలని ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని దళిత గిరిజనులకి ఇస్తున్నటువంటి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 300 యూనిట్లకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బహుజన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దళిత ఉద్యోగులు కుదారి రామ్మోహన్ ప్రసాదు సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

చట్ట నిబంధనలు తెలియని కొంపల్లి బ్రాంచ్ యూనిసెంట్ స్కూల్ యాజమాన్యం.

ప్రభుత్వ పార్కులను దారులుగా మలుచుకున్న యూనిసెంట్ స్కూల్.

బడి గుడి అనే మాటనికి మచ్చతెచ్చిన స్కూల్.

అనుమతులను తుంగలో తొక్కిన యూనిసెంట్ స్కూల్.యాజమాన్యం.

అధికారులకు సమాచారం ఇవ్వకుండా అక్రమ పైప్లైన్ నిర్మాణం.

ఆగ్రహంలో మున్సిపల్ కమిషినర్.

శుభ తెలంగాణ కొంపల్లి ఆగష్టు-12
చట్టనిబంధనలను తుంగలో తొక్కుతూ ఉన్నత విద్యావంతులు ఇష్టానుసారంగ వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న యూనిసెంట్ స్కూల్ యాజమాన్యం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.వివరాల్లోకి వెళితే స్కూల్ పక్కనే ఉన్న శివాలయం ఆలయం పక్కన ఉన్న ప్రభుత్వ పార్క్ నుండి తమకు నచ్చిన విధంగా దారిని ఏర్పరచుకొని కాస్తా దానిని అలుముకున్నారు.అంతే కాకుండా తమ స్కూల్ ప్రాంగణం నుండి వచ్చే నీరును అరికాట్టేందుకు కూడా స్కూల్ వెనకాల ఉన్న ఆలయ ప్రాంగణం నుండి అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని వాలా చేతిలోకి తీసుకొని అధికారులను మరిచి తమ స్వంత లబ్ధికోసం ప్రభుత్వ స్థలం నుండి ఇష్టానుసారంగా డ్రైనేజి పైపులైను ఆలయ కమిటీతో కుమ్మకై ఏర్పరుచుకోడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ రజిని-జీవన్ రెడ్డి అక్కడికి చేరుకొని అక్రమంగా నిర్మించిన పైప్ లైన్ ని తొలగించారు.వారు మాట్లాడుతూ స్థానికగం ఉన్న ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా అధికారులకు వివరణ ఇవ్వకుండ ఇష్టానుసారంగా పైప్లైన్ ఎలా వేస్తారని యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసారు.వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడంతో మున్సిపాలిటీ సిబ్బంది అక్కడికి చేరుకొని నిర్మాణాన్ని తొలగించారు.ఎవ్వరైనా స్వతహాగా చట్టాన్ని చేతులోకి తీసుకుంటే నేరస్థులం అవుతామని వారన్నారు.

ఎల్ ఓ సి పత్రం అందజేత

- డ్రైనేజీ పైప్ లైన్ త్వరగా పూర్తి చేయాలి
- చౌదరిగూడ గ్రామ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్

శుభ తెలంగాణ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం చౌదరిగుడా గ్రామపంచాయతీలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు చామాకురా మల్లారెడ్డి అదేశానుసారం తో చౌదరిగూడ సర్పంచ్ ఆధ్వర్యం లో కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి పత్రాన్ని అందిస్తున్న సర్పంచ్ రమాదేవి రాములు గౌడ్ చౌదరిగూడ గ్రామ పరిధిలో లో వెంకటాద్రి టౌన్షిప్ సాయి రామ్ నగర్ కాలనీ లో పి. జగదీష్ కుమారుడు పి శ్రీధర్ కి వెన్ను పూస ఆపరేషన్ చేయాలని కొరకు సర్పంచ్ శ్రీమతి%ఁ%శ్రీ బైరు రమాదేవి రాములు గౌడ్ విన్నవించడం తో వారు వెంటనే స్పందించి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు ఛామకుర మల్లారెడ్డి కి చెప్పడం తో వారు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని గౌరవ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ నివాసం వద్ద కుటుంబ సభ్యులకు తమ చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలకు హాస్పిటల్స్ లో కానీ వారికి సీఎం రిలీఫ్ ఫండ్స్ కానీ హాస్పిటల్స్ నుండి ఎ పని ఉన్న నేను ఉన్న అని నాకు తెలియపరిస్తే తోచిన విధంగా హాస్పిటల్ బిల్స్ పెడితే వారికి తప్పకుండా దగ్గర ఉండి సహాయం చేస్తాను అని సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెట్టి రాము పాల్గొన్నారు.

లిడ్రైనేజీ పైప్ లైన్ త్వరగా పూర్తి చేయాలి

డ్రైనేజ్ పైప్ లైన్ పూర్తి చేసిన తర్వాతనే రహదారి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లాడుతు సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ చౌదరిగూడ గ్రామ పరిధిలో రహదారుల పనులు ప్రారంభం ఐనవి అని ఎక్కడైతే డ్రైనేజ్ పైప్ లైన్ వస్తుందో అక్కడ స్థలాల దగ్గరికి వెళ్లి ఒకటి సింగారం చౌరస్తా కొంగరి శంకర్ ఇంటి ముందు,రేణుక ఎల్లమ్మ కాలనీ రోడ్ నంబర్ 4 వద్ద, జోడిమెట్ల విజయపురి కాలనీ లో సురభి హెూటల్ వద్ద వాటిని పరిశీలిస్తూ డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన తర్వాతనే రహదరిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమం లో చెట్టి రాము,బండ్లగుడేం అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పొడిచే పొద్దున్నంత వరకూ.. గద్దర్ పాటబతికే ఉంటుంది..!!

శుభ తెలంగాణ ఒంగోలు ప్రతినిధి ఆగస్ట్13:
"మనిషికే మరణమని.. పాటకు కాదని,పొడిచే పొద్దున్నంత వరకూ..ప్రజా యుద్ధ నౌక గద్దర్ పాట బతికే ఉంటుందని" రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ అన్నారు.

ఆదివారం స్థానిక సివియన్ రీడింగ్ క్లబ్ ఆవరణలో రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెలా సాంస్కృతిక కార్యక్రమం 73 వ నెల కార్యక్రమం జరిగింది. ఇటీవల మరణించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరియు ప్రకాశం జిల్లా కళాకారులకు నివాళులు అర్పించారు. అనంతరం వారిని స్మరించుకుంటూ ప్రసంగించారు. తొలుత ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కవి,రచయిత డాక్టర్ మొగిలి దేవ గద్దర్ రచించిన నంది అవార్డు పాట " మల్లెతీగకు పందిరివోలే.. మసక చీకటిలో వెన్నెలవోలే నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా.." పాట ఆలపించి నివాళులు అర్పించారు. బడుగు బతుకుల వెతల్ని భుజాన గొంగడిలా కప్పుకున్న ఆదిమ గీతం గద్దరన్న అని ఆయనకు మరణం లేదని డా.మొగిలి దేవ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాటక రంగ కళాకారులు మిడసల మల్లిఖార్జున రావు,కణమాల రాఘవులు మాట్లాడుతూ..బడుగు బతుకుల వెతల్ని భుజాన గొంగడిలా కప్పుకున్న ఆదిమ గీతం గద్దరన్న అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జాలాది మోహన్ మాట్లాడుతూ.. సమ సమాజ దారిలో తూటాలు దిగబడ్డా ఆశయాలకి ఊపిర్లూదిన జజ్జనక గానం గద్దరన్న,ఆయన స్ఫూర్తి, చైతన్యం సమాజానికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గాయని అనంతలక్ష్మి, కళాకారులు పాండు రంగారావు,వాకా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హార్ ఘర్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు

శుభ తెలంగాణ (చిలకలూరిపేట)ఆగస్టు 14: దేశవ్యాప్తంగా జరుగుతున్న హార్ ఘర్ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేటలో మా ఇంటి పై జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న రాష్ట్ర ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు నాతోపాటు పార్టీ యూత్ నాయకులు అడుసుమల్లి దినేష్ అన్న%శీ% వరుణ్ కార్తీక్ మరియు ముఖ్య నాయకులు ఆఫీస్ సెక్రటరీ గుమ్మ బాలకృష్ణ ఓబీసీ మోర్చా సెక్రటరీ జయ రాయుడు క్రియాశీల సభ్యులు సాల్మన్ మరియు ముఖ్యులు జండా వందనం చేసినారు

విపక్షాలపై వేధింపులకే పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ కేంద్రాలు: ప్రత్తిపాటి

- భావప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యంపై నిషేధం విధించారా?: ప్రత్తిపాటి
- తాడికొండలో లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న ప్రత్తిపాట

శుభ తెలంగాణ :నాడు పోలీస్ వ్యవస్థను అసాంఘిక శక్తులను కట్టడి చేసి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం వినియోగిస్తే... నేడు అరాచకాలు, దౌర్జన్యాలతో చెలరేగిపోతున్న వైకాపా నాయకులను రక్షించడానికి, తెలుగుదేశం పార్టీ వారిపై తప్పుడు కేసులు పెట్టడానికి వాడుతున్నారని మాజీమంత్రి, తెదేపా సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. పోలీసులు చట్ట ప్రకారం కాకుండా.. వైకాపా చట్టం ప్రకారం పనిచేస్తున్నారని.. ఆ పనిని ఇంకా సమర్థవంతంగా పనిచేయడం కోసమే 130 మందితో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పోలీసులు బాధ్యతాయుత వృత్తిని వదిలేసి అధికార పార్టీ వైకాపాకు ఊడిగం చేస్తున్నారని.. విపక్షాలపై వేధింపులకే పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. 183వ రోజు తాడికొండ నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. సిరిపురం నుంచి రావెల వరకు జరిగిన యాత్రలో లోకేష్ తో కలిసి ప్రత్తిపాటి నడిచారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ శాంతిభద్రతలు, పౌర రక్షణ కోసం పోలీసులు పనిచేయాలని.. అంతేకానీ సామాజిక మాధ్యమాల్లో వైకాపా ప్రభుత్వంపై విమర్శలు చేసేవారి కట్టడికి బృందాలను ఏర్పాటు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి చెత్త నిర్ణయాలతో పోలీస్ వ్యవస్థ అభాసుపాలు అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో నిత్యం మహిళలపై దాడులు, అకృత్యాలు జరుగుతున్నాయని.. ఎంతోమంది బాలికలు, యువతులు, మహిళలు అదృశ్యమయ్యారని.. వాటిని అరికట్టడానికి ఏనాడైనా ఇలాంటి బృందాలు ఏర్పాటు చేశారా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లుగా తెరవెనుక ఉండిపోయిన వైకాపా దురాగతాలు సామాజిక మాధ్యమాల పుణ్యమా అని నేడు కళ్లేదురుగా కనిపిస్తున్నాయని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. లేనివాటిని ఉన్నట్లు, ఉన్నవాటిని లేనట్లు చిత్రీకరించి.. భావోద్వేగాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్న వైకాపా శ్రేణులపై ఏం చర్యలు తీసుకున్నారని.. సామాజిక మాధ్యమాల్లో రాజకీయ విమర్శలు చేయడం కూడా నేరమేనా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రతిపక్షాల భావప్రకటనా స్వేచ్ఛపై నిషేధానికే పోలీసులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల నాయకుల భావప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యంపై ప్రభుత్వం, పోలీసులు ఏమైనా నిషేధం విధించారా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులు, మహిళలపై వైకాపా పేటీఎం బ్యాచ్ సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా పోస్టులు పెట్టి వేధిస్తోందని.. వారిపై చర్యలేవని ప్రత్తిపాటి ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాలను వైకాపానే దుర్వినియోగం చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా, అడ్డగోలుగా పోస్టులు పెడుతున్నారని ప్రతిపక్ష నాయకులు ఫిర్యాదు చేస్తే మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. జగన్ సైకోయిజం పరాకాష్ఠకు చేరిందని.. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వ కుట్రలపై పౌర సమాజం, విశ్రాంత పోలీసులు ఆలోచన చేయాలన్నారు.

బయ్యారం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా తీజ్ ఉత్సవ వేడుకలు.

శుభ తెలంగాణ :మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండల కేంద్రం లో మరియు జగ్గు తండాలో పవిత్రమైన తీజ్ పండుగ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండగ బంజారా స్త్రీలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. గోధుమలు నానబెట్టిన దగ్గర నుండి అవి మొలకెత్తి మొలకలుగా మారేవరకు చాలా పవిత్రంగా భావిస్తారు. వాటిని జాగ్రత్తగా సంరక్షించి దండోరీ దేవతను ప్రతిష్టించి తొమ్మిది రోజులు పూజలు నిర్వహిస్తారు. పదో రోజు ఆ గోధుమ మొలకలని ఊరేగింపుగా భక్తితో నిమజ్జనం చేస్తారు. ఈ తీజ్ పండుగ బంజారా జాతి ప్రజలు అమిత ఆనందంతో భక్తితో జరుపుకుంటారు. బయ్యారంలో జరిగిన తీజ్ వేడుకలలో ఇల్లందు శాసన సభ్యురాలు శ్రీమతి హరి ప్రియ నాయక్. మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు,మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు యువకులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మజీద్ పూర్ గ్రామంలో బోనాల ఉత్సవాలు

సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి

అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 13 శుభ తెలంగాణ : అబ్దుల్లాపూర్మెట్ మండలం మజీద్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నం బోనాల పండుగను కాలనీవాసులందరూ ఒక కుటుంబ సభ్యులుగా అమ్మవారి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. గ్రామ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం బాలకృష్ణ, వార్డ్ మెంబర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ ప్రోగ్రాం

యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ

శుభ తెలంగాణ : మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... ప్రజలకురక్షణ, భద్రతభావంకల్పించడమే కమ్యునిటీప్రొగ్రామ్ఉద్దేశం అని -బయ్యరం పోలిస్ వారు తెలియజేశారు.

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పంది పంపుల గ్రామములో కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహించారు.

ఈకార్యక్రమములో

భాగంగా ,యువకులు సంఘ విద్రోహ శక్తులకు సహకరించవద్దని పోలీసులు యువత కు, ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామం లో గ్రామస్థులతో సమావేశమయ్యారు. యువత మరియు ప్రజలతో మాట్లాడినప్పుడు వారి గ్రామంలోని యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ప్రిపేర్ కు సంబంధించిన సలహాలు ఇవ్వడముతో పాటు , స్థానిక%శీ%గా ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలు తెలపడంతో సంబంధిత ప్రభుత్వ శాఖ వారితో మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందని వారికి తెలపడం జరిగింది. సి ఐ మాట్లాడుతూ.... పోలీసులు, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఎలాంటి సమస్య ఉన్నా చట్టపరిధిలో పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా ఇతర సమస్యలేమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడమే పోలీసులు

ధ్యేయమన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు. యువత, ప్రజలు అసాంఘిక శక్తులకు సహకరించవద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండా లని, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, ఓటీపీ వివరా లను చెప్పవద్దన్నారు. ఎవరైనాగ్రామాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం వెంటనే ఇవ్వాలన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వారు వస్తే ఆశ్రయం ఇవ్వద్దన్నారు. మావోయిస్టుల ప్రలోభాలకు ఆకర్షితులు కావద్దన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్స్ ని అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గార్ల- బయ్యారం సిఐ బాబురావు , బయ్యారం ఎస్ఐ ఉపేందర్ మరియు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు

భువనగిరిలో ఒకసారిగా వేడెక్కిన రాజకీయం

- కెసిఆర్ విహాత్మక ఎత్తుగడలతో బేజారు
- నెల రోజుల్లో 12 పథకాలు తెచ్చిన కేసీఆర్
- ఏమి చేయలేని నిస్సత్తువలో ప్రతిపక్షాలు
- అంచనాలుతలకిందులయ్యాయని నిరాశ

వలిగొండ ఆగస్టు 16 శుభ తెలంగాణ :ఎన్నికల హడావిడి మొదలవుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం యొక్క సీఎం కేసీఆర్ తన యొక్క వ్యూహాత్మక వ్యవహార తో శైలి ఎత్తుగడతో 20 రోజుల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ వ్యవహారం మొత్తం ఒక్కసారిగా వేడెక్కింది. కేసీఆర్ యొక్క వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రతిపక్షాలకి తలనొప్పిగా మారింది. దాదాపుగా నెల రోజుల్లోనే 12 పథకాలు ప్రవేశపెట్టిన సీఎం కెసిఆర్ ఈ పథకాలతో ప్రజలతో మమేకమై అత్యధిక ఓటు రాబట్టాలని ఆయన పథకాన్ని రచించారు. ఈ కారణంతో చేయలేని నిస్సాతువా స్థితిలో ప్రతిపక్షాలు ఉన్నాయి. అదేవిధంగా వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి వలసలు కూడా భారీగానే వస్తున్నడంతో కచ్చితంగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని కేసిఆర్ ధీమాతో ఉన్నారు. ఈ విధంగా తమ అంచనాలు తలకిందులయ్యాయని అని నిరాశతో తల పట్టుకునే స్థితిలో ప్రతిపక్షాలు ఉన్నాయి. విమర్శకులకు తయారైందని అంచనా విశ్లేషకులు తెలియపరుస్తున్నారు.

గ్రామంలో నూతన రేషన్ డీలర్ నియామకం

శుభ తెలంగాణ :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మొరాద్గ గ్రామంలో నూతన రేషన్ డీలర్ గా పుట్టి అంజిని నియమించడం జరిగింది, ఆదివారం నూతన రేషన్ డీలర్ మరియు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అంజి ఆధ్వర్యంలో రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిషన్ రావు పటేల్, శాంతం సుభాష్ పటేల్, పొట్టి శ్రీనివాస్, సంజీవయ్య, రమేష్ పటేల్,గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కుల క్షేత్రంగా మారుస్తున్న ప్రాంతీయ పార్టీలు

శుభ తెలంగాణ :రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎం రాధాకృష్ణ విమర్శ ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాన్ని కులాల కురుక్షేత్రంగా మారు స్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం రాధాకృష్ణ విమర్శించారు. ప్రాంతీయ పార్టీలన్నీ లౌకిక వాద పార్టీలుగా కనిపించినా కులాల ఆధారంగా స్థాపించబడిన పార్టీ లేనని నేడు ప్రజల్లో దురభిప్రాయం బలంగా పాతుకొనిపోయిందని అన్నారు. . ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గెలుపు దృష్టిలో ఉంచుకుని పోటీ పడడంతో రాష్ట్రంలో అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. లౌకికవాద దేశంలో కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఉంటే రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు పోటా పోటీగా కులాలను రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు.సమాజంలో శాంతిని దూరం చేస్తూ చివరికి పోలీసు వ్యవస్థకే సవాలుగా మారడం దురదృష్టకరమని అన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి ప్రాంతీయ పార్టీల విధానాలే కారణమని ఆరోపించారు. పార్టీ స్థాపనా సమయంలో లౌకికవాదానికి కట్టుబడతామని రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటామని వాగ్దానం చేసే ప్రాంతీయ పార్టీలు కాలం గడిచే కొద్దీ పార్టీ స్థాపించిన నాటి ప్రమాణాలు విస్మరిస్తున్నాయని అన్నారు.కురుక్షేత్ర యుద్ధ ప్రభావం కొన్ని శతాబ్దాల కాలం పాటు భారతదేశ అభివృద్ధిని నిర్వీర్యం చేస్తే నేడు కుల క్షేత్రం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రాంతీయ పార్టీల నాయకులు తమ పద్ధతులు మార్చుకొని కులాలకు కాకుండా ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చి పేద ప్రజలకు కుల మతాలకు అతీతంగా సేవ చేయాలని రాధాకృష్ణ హితవు పలికారు..

పలునేరాలపై అవగాహన

శుభ తెలంగాణ :అడ్డగూడూరు మండలం పరిధి రాచకొండ పోలీసు కమీషనరేట్ ఆదేశాలు మేరకు అడ్డగూడూరు ఎస్ ఐ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పోలీసు కళాబృందం చే పలు నేరాలపై ప్రజలకు చక్కగా వివరించారు. కళాబృందం ఇంచార్జి కృష్ణ సైబర్ నేరాలు, ఫోన్ లింకు వల్ల గాని, ఇతర ఆన్లైన్ ఆర్థిక నేరానికి మోసపోతే 1930 కు కాల్ చేయాలి. గ్రామాల్లో కొత్తవ్యక్తులు సంచరిస్తే,ఆపద సమయంలో 100 కు కాల్ చేయాలి. ఇంటి పక్కన ఇండ్లవారు రాత్రి వేలలో పలకరించుకోవాలి.చిన్న పిల్లలకు ఫోన్లు,మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. పలుకూడల్లలో స్వచ్ఛందంగా చందాలు వేసుకుని సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అపరిచిత వ్యక్తులు తక్కువ ధరకు ఏమైనా అమ్ముతామన్న,అధికవడ్డి మీరు పెట్టె పెట్టుబడికి డబుల్ ఇస్తామని వచ్చేవారిని నమ్మవద్దని చూచించారు.ఈకార్యక్రమంలో పోలీసులు, గ్రామ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ పంపిణీ...

ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రామ్ రెడ్డి..

ఎల్బీనగర్, ఆగస్టు 13 శుభ తెలంగాణ :ఎల్బీనగర్ నియోజకవర్గం ఏల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో 600 మంది దివ్యాంగులకు బస్ పాసులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి సభా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... ఎవరు కూడా వికలాంగులపై చిన్న చూపు చూపవద్దని, సమాజంలో అందరితో పాటు వీరి అభివృద్ధిని కాంక్షించాలని కోరారు. సామాజిక సమైక్యతలో భాగంగా వికలాంగులు, సాధారణ వ్యక్తుల మధ్య వివాహాలను ప్రోత్సహించలని తెలిపారు. దివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహం నింపడానికి వాళ్ళకి ఆటల పోటీలు నిర్వహించాలి. ఆటల వలన వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. వివిధ అంశాలలో వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి. ప్రభుత్వం చొరవ చూపి వికలాంగుల బ్రెయిలీ పలకలు, లాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్లు అందించడం వలన మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుకొనే విద్యార్థులకు ఉపయోగపడతాయని తెలిపారు. వికలాంగుల గౌరవాన్ని పెంచేలా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని అన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేరు. వృద్దులకు, వికలాంగులకు ఆపన్న హస్తంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని అన్నారు. హైదరాబాద్-2 అసిస్టెంట్ డిపో మేనేజర్ ఉషాశ్రీ మాట్లాడుతూ... హయత్ నగర్ డిపో మేనేజర్ రఘు మాట్లాడుతూ మల్ రెడ్డి బ్రదర్స్ పేదల కోసం పరితపించే నాయకులని కొనియాడారు. మల్రెడ్డి రామిరెడ్డి తన సొంత నిధులతో బస్సు షెల్టర్లు నిర్మించారని గుర్తు చేశారు. దివ్యాంగుల నాయకురాలు దివ్య మాట్లాడుతూ బస్సు ఎక్కేటప్పుడు డ్రైవర్లు వికలాంగులకు సహకరించి వారు పూర్తిగా ఎక్కిన తర్వాతే వెళ్లాలని ఆర్టీసీ అధికారులను కోరారు. అనంతరం పిఎన్టి కాలనీ నుండి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్రెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణు యాదవ్, నర్సింహా యాదవ్, మంజుల రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మక్సూద్ అలీ,రమేష్ నాయక్, హైదరాబాద్-2 అసిస్టెంట్ డిపో మేనేజర్ ఉషాశ్రీ, హయత్ నగర్ డిపో మేనేజర్ రఘు, అంజయ్య, శివరాజా, ప్రమోద్, మహిపాల్, దివ్యాంగుల నాయకురాలు దివ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో అభివృద్ధికి శంకుస్థాపన ప్రారంభోత్సవ చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్..

శుభ తెలంగాణ :డోర్నకల్ మండలం సంకీస తెల్లబండ తండా , ఎర్రగుంట తండా, చిలుకోడు,గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ , పర్యటించారు. కార్యకర్తలు ప్రజలు ఆట పాటలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాలలో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రతి గ్రామంలో రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ కెసిఆర్ కిట్ నిరుపేదలకు మూడు లక్షలతో గృహ లక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరి ఇస్తున్నామని అన్నారు , దళిత బంధు బిసి బందు లక్ష రూపాయలు ఇస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్, బిఆర్ఎస్ , మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, జెడ్పిటిసి కమల రామనాథం, మండల యూత్ అధ్యక్షులు హరీష్, మాజీ జెడ్పిటిసి గొల్ల చర్ల సత్తిరెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, సర్పంచ్ శ్రీను, సంకిస సర్పంచ్, సర్పంచ్ వెంకట బాబు, నరేష్ బాబు, గ్రామ అధ్యక్షులు కాడం బాబు, గౌడ్స్ సంఘం కమిటీ గ్రామ అధ్యక్షులు హనుమ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప సర్పంచ్లు వార్డ్ నెంబర్లు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన విశ్వజన్

సత్యమేవ జయతే
నిజం చెప్పి
We Respond FAST...
సహాయంపొందండి
The Last Constable...

శుభ తెలంగాణ :కంగ్టి మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా యన్ విశ్వజన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ బదిలీపై వెళ్లగా వికారాబాద్ నుండి బదిలీపై విశ్వజన్ కంగ్టి కి వచ్చినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన విషయాలైనా తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు చేపడతామని అన్నారు .మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా కవాడిపల్లిలో బోనాల పండుగ...

SHOT ON MI 10i
13/08/2023 17:30

అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 13 శుభ తెలంగాణ : అబ్దుల్లాపూర్మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దూసరి సుజాత యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నం బోనాల పండుగను కాలనీవాసులందరూ ఒక కుటుంబ సభ్యులుగా అమ్మవారి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలను శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ పన్నాల మోహన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు గడ్డం గిరిబాబు, సర్వికంచ విగ్నేశ్వర్ గౌడ్, కోటా శ్రీలతనరసింహ, కందడి ఎల్లారెడ్డి, బోడిగి కొండల్ రెడ్డి, సుర్వీ నిర్మల కృష్ణగౌడ్, సబ్బు శారదమ్మ, ఇరుగు బుచ్చమ్మ మాదారి, బోడిగ రమేష్ గౌడ్, బి రమేష్, సుర్వి హరినాథ్ గౌడ్, కోఆప్షన్ మెంబర్లు బోడిగా కృష్ణ గౌడ్, ఎర్రకోల్ నిరోష, రంగా కృష్ణ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇర్విన్ గ్రామపంచాయతీ లో ప్రారంభం అయినా కామన్ సర్వీస్ సేవలు

ప్రొ॥ శ్రీశైలం పగడాల
సెల్: 9966889594
Digital India
Power To Empower
AADHAAR
CSC
e-GOVERNANCE SERVICES INDIA LIMITED
కామన్ సర్విస్ సెంటర్

రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామం లో ఆదివారం రోజు నూతంగా డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభిచారు ఇందులో ప్రభుత్వ లావాదేవీలు ఆధార్ అప్ డేట్ ఓటర్ కార్డు రేషన్ అండ్ డిజిటల్ లావాదేవీలు అన్ని పొందవొచ్చని గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని ప్రోపరేటర్ పగడాల శ్రీశైలం కోరారు ఈ కార్యక్రమంలో పగడాల పర్వతాలు ఎంపీటీసీ తిరుపతమ్మ వెంకటయ్య సర్పంచ్ పుష్పలత జంగయ్య మాజి ఎంపీపీ పబ్బు యాదయ్య మాజి జడ్పీటీసీ పగడాల రవి సిమర్ల వెంకటయ్య పగడాల వెంకటేష్ శ్రీను వెంకట్ నారాయణ రమేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం...

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..

ఎల్బీనగర్, ఆగస్టు 13 శుభ తెలంగాణ :ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతి హిల్స్ కమ్యూనిటీ హాల్ నందు వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. వివిధ కాలనీవాసులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంకొన్ని సమస్యలు ఉన్నాయి అ సమస్యలు కూడా తొందరలోనే పూర్తి చేయాలని కోరారు. గతంలో వేసిన డ్రైన్స్ ప్రస్తుతం సరిపోడం లేదు నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఓపెన్ ఆడిటోరియం నందు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. పార్కులను యోగా చేయడానికి మహిళలకు పురుషులకు వేరువేరుగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతి కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని డ్రైన్స్ వ్యవస్థ చిన్నగా ఉన్నాయి పెద్ద లైన్స్ వేయాలని కోరారు. కొన్ని కాలనీలో ఎందుకు కరెంటు స్తంభాలు నూతన ట్రాన్స్ఫార్మ్ మంజూరు చేయాలని కోరారు ప్రభుత్వ కాలేజీ స్థలాలలో నూతన పార్కులు నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొంత అభివృద్ధి చేయాలని గుర్తు చేశారు. దాదాపు అన్ని కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం తో పాటు గతంలో వేసిన డ్రైన్స్ చిన్నగా అయి డ్రైన్స్ పొంగడం జరుగుతున్నాయి. పాత డ్రైన్స్ స్థానంలో నూతన డ్రైన్స్ పనులు నిర్మిస్తామని తెలిపారు. యోగ చేసుకోవడానికి మహిళలకు పురుషులకు వేరువేరుగా నిర్మాణాలు చేపడతామని అన్నారు. లో వోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన ట్రాన్స్ఫార్మ్, నూతన పోల్స్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న బీటీ రోడ్డు సిసి రోడ్ల స్థానంలో నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతి కాలనీ సీసీ కెమెరాలు కోసం ఆ యొక్క కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన వారందరికీ తప్పకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రణాళిక వద్దగా అన్ని కాలనీ వాసులకు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని స్ట్రీట్ లైట్స్ లేని కాలనీలు గుర్తించి త్వరలో లైట్స్ వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్త, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, టైగర్ మధు గౌడ్ జయపాల్ రెడ్డి, ఆనంద్ రాజ్, పివి రావు, నవీద్, సంతోష్, వివిధ కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలి

- నియోజకవర్గం జిల్లా పార్లమెంటు వేర్వేరు జిల్లాలో కావడం వలన తీవ్ర ఇబ్బంది
- టేక్మాల్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపండి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప టేక్మాల్ సర్పంచ్ ప్రజా భాస్కర్
- మంత్రి హరీష్ రావుకు వినతి పత్రం

శుభ తెలంగాణ :టేక్మాల్ మండలం మెదక్ జిల్లాలో అందోల్ నియోజకవర్గం సంగారెడ్డి జిల్లాలో ఉండడం వల్ల ప్రజలకు చాలా ఇబ్బదులు ఎదురవుతున్నాయి అని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావ్ గారికి మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్పతో కలిసి టేక్మాల్ గ్రామ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ వినతి పత్రం భౌగోళికంగా వ్యాపారపరంగా యువత విద్యార్థులు టేక్మాల్ మండల ప్రజలు సంగారెడ్డి జిల్లా మీదుగా హైదరాబాద్ తో సంబంధాలు ఎక్కువగా కలిగి ఉంటాయి, నియోజకవర్గం అటు జిల్లా ఇటు కావడం వల్ల మండల అభివృద్ధి కుంటుపడుతుంది అధికారిక, రాజకీయా కార్యకలాపాలు కూడా రెండు జిల్లాలో చేయవాలిసి వస్తున్నాయి అధికారులు ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున మా మండలాన్ని మొత్తం ఆందోల్ నియోజకవర్గం సంగారెడ్డి జిల్లాలో కలపాలి, లేదా మెదక్ నియోజకవర్గం మెదక్ జిల్లాలో నైనా కలపాలని మంత్రి హరీష్ రావు గారిని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్దయ్య, అవినాష్, శ్రీనివాస్, సాయిరెడ్డి, కిషన్, గోపాల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ దండిమేరమ్మ తీజ్ పండుగ..

అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 13 శుభ తెలంగాణ : అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ పరిధిలోని జన్నారం కాలనీలో సేవాలాల్ దండిమేరమ్మ తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి, జెడ్పిటిసి బింగి దాస్ గౌడ్, ఎంపీపీ బుర్ర రేఖామహేందర్ గౌడ్, ఎంపిటిసి - 2 తాటిపల్లి రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండగ కాలం మారుతున్న గాని లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని కొనియాడారు తొమ్మిది రోజులు అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు కారం లేని భోజనం తినాలి అత్యంత పవిత్రంగా ఉండాలి భక్తితో దేవతలను పూజించాలి అని అన్నారు. తీజ్ పండుగను ప్రభుత్వం అధికారిక పండుగగా ప్రకటించాలని మల్రెడ్డి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన విశ్వవిద్యాలయం సాధించడంలో అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలో కెసిఆర్ విఫలమయ్యాడని విమర్శించారు. గిరిజన ద్రోహి కేసీఆర్ గిరిజన వ్యతిరేక పాలనకు చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్, కౌన్సిలర్లు కోశిక ఐలయ్య, నక్క శివలింగం గౌడ్, కకుమను సునీల్, కో ఆప్షన్ నెంబర్ గౌస్ పాషా, లింగం భాస్కర్ చారి, పూజారులు నాగు నాయక్ బావూజీ, లక్ష్మణ్, లచ్చు, జన్నారం కాలనీ వార్డ్ మెంబర్ కేతావత్ సునీత నరేష్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ నాగరాజు, మనింత్ర నాయక్, బాలు నాయక్, నాగు నాయక్, సోమ్లా నాయక్, యాదగిరి నాయక్, నాగ నాయక్, బాబు నాయక్, లాచ్చు నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో వెల్లువెత్తిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులు

- తమవరకు ఈ పథకం వస్తుందా రాదా..?
- అయోమయంలో దరఖాస్తుదారులు

వలిగొండ ఆగస్టు 13 శుభ తెలంగాణ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులకు మండలంలోని 37 గ్రామ పంచాయతీల నుండి 2596 దరఖాస్తులు వచ్చినవి. ఇంతకుముందు లాగానే బీసీ బందు పెట్టిన కూడా అవి ఎంతమందికి వచ్చినవి, గృహలక్ష్మి పథకానికి కూడా ఎంతమందికి మంజూరు చేయటంలో ప్రభుత్వం సఫలం అవుతుందో వేచి చూడాల్సిందే, మరి కొంతమంది ప్రజలు ఇది వాడి వేడి రాజకీయాలలో భాగంగా ఒక ఎన్నికల వేట ప్రక్రియగా కొందరు అభివర్ణించుకుంటున్నారు. ఏది ఏమైనా అప్పటికి బీసీ బందు పథకం గృహ లక్ష్మి పథకం ఎంతవరకు ప్రజలలోకి దూసుకెళ్తుందో చూడాలి. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కేవలం బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే అందుతున్నాయని మిగతా వారికి అవి సమకూరడం లేదని ప్రతిపక్షాలు కేసీఆర్ పై విరుచుకు పడుతున్నాయి. ఇటీవల ప్రవేశపెట్టిన బీసీ బందు పథకం పై ఎంత మంది లబ్ధిదారులకు అవి అందాలు ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదు. అదేవిధంగా ఈ గృహలక్ష్మి పథకం కూడా ప్రజల్లోకి ఏ విధంగా ప్రజాధరణ పొందుతుందో ఎన్నికల ముందు నిరుపేద ప్రజలు ఎదురుచూస్తున్నారు.

లంబాడి సాంప్రదాయ, సాంస్కృతికి ప్రతీక తీజ్ పండగ..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్..

అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 13 శుభ తెలంగాణ :అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ పరిధిలోని జన్నారం కాలనీలో సేవాలాల్ దండిమేరమ్మ తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, స్థానిక సర్పంచ్ చెరుకు కిరణ్ గౌడ్, మాజీ అధ్యక్షులు పూజారి చక్రవర్తి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండగ కాలం మారుతున్న గాని లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని కొనియాడారు. తొమ్మిది రోజులు అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు కారం లేని భోజనం తినాలి అత్యంత పవిత్రంగా ఉండాలి భక్తితో దేవతలను పూజించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కా రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, పూజారులు నాగు నాయక్ బావూజీ, లక్ష్మణ్, లచ్చు, జన్నారం కాలనీ వార్డ్ మెంబర్ కేతావత్ సునీత నరేష్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ నాగరాజు, మనింత్ర నాయక్, బాలు నాయక్, నాగు నాయక్, సోమ్లా నాయక్, యాదగిరి నాయక్, నాగ నాయక్, బాబు నాయక్, లాచ్చు నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం లో ఘనంగా బోనాల పండుగ

శుభ తెలంగాణ :ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తెలంగాణ ప్రజలు అత్యంత గొప్పగా నిర్వహించే ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం మద్దిరాల మండలంలోని రెడ్డిగూడెం గ్రామం లో పెద్ద ఎత్తున డప్పు వాయిద్యాలు, అలంకరించిన బోనాలు ఆడబిడ్డలు అంగరంగ వైభవంగా నిర్వహించరు.పాశ్చాత్య స%శీ%స్కృతి పరివరిల్లితున్న నేటి సమాజంలో అందుకు పూర్తి భిన్నంగా భారతీయ స%శీ%స్కృతితో అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవంగా గ్రామ ప్రజలు అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించి తమ పాడి పంటలు, పిల్ల పాపలు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మా సహనాన్ని పరీక్షిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయ్..!

గ్రామాల్లో చీరలు పంచితే మాపై దాడులకు ఉసిగొలుపు%ఎ%తున్నారు

చీర పసుపు కుంకుమలను కాల్చి పెద్ద తప్పు చేశారు

మంటల్లోనే మీ అధికారం, సామ్రాజ్యాలు కూలిపోతాయి

బీఆర్ఎస్ నాయకులకు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరిక

చీరలు తీసుకుంటున్న మహిళలను బెదిరిస్తున్నారు

బీఆర్ఎస్ కార్యకర్తలను ఎమ్మెల్యే అంజయ్య అదుపులో పెట్టాలి

బస్తీమే సవాల్ బతుకమ్మ చీరలకన్నా మా చీరలు బాగున్నాయి

షాద్ నగర్ శుభ తెలంగాణ :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ :అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని, రాఖీ పండుగ విశిష్టతను ప్రజలకు తెలియజేసి గ్రామాల్లో రాఖీ పండుగ ప్రతీకను తెలియజెప్పడానికి పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ తరఫున విష్ణన్న రాఖీ కానుక పేరిట చీర పసుపు కుంకుమలు పంపిణీ చేస్తున్నామని, దీనిని జీర్ణించుకోలేక అధికార పార్టీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొందరు గ్రామాల్లో తమపై దాడులకు ప్రయత్నిస్తున్నారని పాత చీరలు పంచుతున్నారని ప్రజలను రెచ్చగొట్టి ఓ మహిళ చేత వాటిని కాల్చివేస్తున్నారని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా నియోజక వర్గంలోని చౌదరిగుడా మండలంలో చీర, పసుపు, కుంకుమ, రాఖీలను ట్రస్ట్ తరఫున పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. అయితే జిల్లేడు, గాలిగూడెం, తూంపల్లి గ్రామాల్లో కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మీడియా దృష్టికి తెచ్చారు. జిల్లేడులో ఓ ఇంట్లో నిద్రిస్తుంటే ఓ బిఆర్ఎస్ కార్యకర్త వచ్చి తమపై రాత్రి వేళ దాడికి ప్రయత్నించాడని పేర్కొన్నారు. అదేవిధంగా గాలి గూడెంలో కూడా మరి కొంతమంది అధికార పార్టీ నాయకులు అదే ప్రయత్నం చేశారని అన్నారు. తుంపల్లి గ్రామంలో అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలోని ఓ మహిళ చీరలు దగ్ధం చేసిందని అన్నారు. దీని వెనుక అధికార పార్టీ నాయకులు ఉన్నారని తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని అన్నారు. అధికార పార్టీ నాయకులు మహిళలను రెచ్చగొట్టి తమను అప్రతిష్టపాలు చేసే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. మహిళల సౌభాగ్యానికి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు చీర, పసుపు, కుంకుమలు, రాఖీలు ప్రతీకలని వాటిని మహిళలు తీసుకోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చీరలు తీసుకున్న మహిళల ఇళ్ల వద్దకు వెళ్లి హంగామా సృష్టిస్తున్నారని అన్నారు. ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని వారికి ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరిస్తున్నారని అన్నారు. చీర పసుపు కుంకుమలను సమాజంలో గొప్పగా పోలుస్తామని అలాంటి వాటిని నిప్పు పెడితే భవిష్యత్తులో టిఆర్ఎస్ సామ్రాజ్యం, అధికారం కూడా నిప్పులో తగలబడుతుందని శాపనార్థాలు పెట్టారు. తాను మొదటి నుండి సేవా కార్యక్రమాలు చేస్తుంటే అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో అడ్డం తగులుతున్నారని గుర్తు చేశారు. కరోనా సీజన్లో మందులు పంపిణీ చేస్తే వైద్య శాఖ నుండి తమ పంపిణీకి అడ్డంకులు సృష్టించారని అన్నారు. ఆ తర్వాత కేశంపేట మండలంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తే ప్రభుత్వ పాఠశాల నుండి వెళ్లగొట్టారని ప్రైవేట్ పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. అలాగే ప్రభుత్వ స్టేడియంలో క్రీడలు నిర్వహిస్తే తన ఫ్లెక్సీలను తీసివేశారని, మరికొందరు చింపివేశారని గుర్తు చేశారు. ప్రతిచోట అడ్డంకులు సృష్టిస్తే వాటిని పరిష్కరించుకుంటూ ఆ తర్వాత తమ కార్యక్రమాలను కొనసాగించామని అన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలకు అధికార పార్టీ నాయకులు అడ్డు తగులుతూనే ఉన్నారని అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో వైభవంగా నడుస్తుంటే అధికార పార్టీ నాయకుల కళ్ళు కుడుతున్నాయని అన్నారు. తమ ట్రస్టుకు భారతీయ జనతా పార్టీకి వస్తున్న పేరును జీర్ణించుకోలేక ఇలాంటి చిల్లర వేషాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి కార్యక్రమాలు చేస్తుంటే మెచ్చుకోవాల్సింది పోయి ఇలా దాడులకు ప్రయత్నించడం మహిళలను బెదిరించడం సమంజసం కాదని అన్నారు.

ఎమ్మెల్యే అంజయ్య కార్యకర్తలను అదుపులో పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే పై ఆగ్రహంతో మరిన్నీ వ్యాఖ్యలు చేశారు.

ఏం చేసినా సహిస్తున్నామని అనుకుంటే పొరపాటు అవుతుందని మాకు కూడా ఒక సహనం ఉందని, అది హద్దు మీరినప్పుడు బీఆర్ఎస్ నాయకులకు మహిళలే భరతం పడతారని హెచ్చరించారు. కొంతమంది చిల్లర వేషాలు వేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వీరికి ఎవరు భయపడరని, తాము కూడా ప్రతిఘటిస్తామని నియోజక వర్గం నుండి తరిమికొడతామని హెచ్చరించారు. తాము చీరలు పంచితే అధికార పార్టీ నాయకులకు ఎందుకు కడుపునొప్పి వస్తుందో చెప్పాలని అన్నారు. మేము చీరలు పంచితే మీరు బంగారం పంచండి మహిళల అభిమానం గెలుచుకోండి అంతే తప్ప వారిని చీరలు తీసుకోవద్దని, తీసుకున్న వారిని బెదిరించడం లాంటి చౌకబారు పనులు చేయొద్దని హెచ్చరించారు. తూంపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుమయ్య ఇంటి వద్ద నానా హంగామా సృష్టించింది మీరూ కాదా అని, అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు బెదిరింపులతో గ్రామాల్లో అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. చీర కున్న గొప్పతనం రాఖీ సంస్కృతి సాంప్రదాయం పసుపు కుంకుమల సౌభాగ్యం వీటిని అవమానించిన వాళ్ళు బాగుపడరని అన్నారు. తాను మాత్రం తమను అవమానించిన కార్యకర్తలు కానీ, తనపై దాడికి ప్రయత్నించే వారి కుటుంబాలు చల్లగా ఉండాలని, వారి పసుపు కుంకుమలు కలకాలం కాపాడాలని రాఖీ పండుగ సాక్షిగా కోరుకుంటానని అన్నారు. పాత చీరలని మహిళలను రెచ్చగొడుతున్న టిఆర్ఎస్ నాయకులు బతుకమ్మ చీరలు ఎలాంటివి పంచారో అందరికీ తెలుసు అన్నారు. బస్తీమే సవాల్ బతుకమ్మ చీరలకన్నా మా చీరలు బాగున్నాయి అంటూ రెండు చీరలను మీడియా ముందు ప్రదర్శించారు.

మీడియా అడిగిన ప్రశ్నలకు..

ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. పాలమూరు ట్రస్ట్ నుండి చీరలు పంచుతున్నారా? లేక బిజెపి పార్టీ నుండి చీరలు పంచుతున్నారా? అని ప్రశ్నించగా పాలమూరు ట్రస్ట్ నుండి చీరలు పంచుతున్నామని అయితే ఇది గొప్ప కార్యక్రమాన్ని బిజెపి పార్టీ తరఫున కూడా సహకారం తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ట్రస్ట్ పేరిట చీరలు పంచుతూ రెచ్చగొట్టే రాజకీయ వ్యాఖ్యలు చేశారని, గ్రామాల్లో ఓట్ల కోసం వచ్చే అదికార పార్టీ నాయకులను నిలదీయాలి, ప్రశ్నించాలి అని ప్రకటన చేశారు కదా? అని అడుగగా దానికి విష్ణువర్ధన్ రెడ్డి సమాధానం ఇస్తూ.. చీరల పంపిణీ సమయంలో తాను రాత్రివేళ కార్యకర్తల ఇంట్లో నిద్రిస్తుంటే తనను బెదిరిస్తున్నానని, ఆ సమయంలో కొంతమంది వచ్చి తనపై దాడులకు ప్రయత్నించారని ఆ తర్వాత కొంతమంది చేసే ఇలాంటి రాజకీయాల వల్ల అలాంటి స్టేట్మెంట్స్ ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. అదే విధంగా గ్రామాల్లో అడ్డుకున్నది ఒక మహిళ కదా ? ఎమ్మెల్యే ఇలాంటివి చేయించారని ఆరోపిస్తున్నారు కదా!? మరి ఎమ్మెల్యే అంజయ్య ప్రస్తావన ఇందులో ఎందుకు లాగుతున్నారు? ఆయన చెప్పాడా? కార్యకర్తలకు ఇలా చేయమని అని ప్రశ్నించగా దానికి విష్ణువర్ధన్ రెడ్డి సమాధానం చెబుతూ టిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులే చీరలు కాల్చినట్టు తమ వద్ద వీడియో సాక్షాలు ఉన్నాయని, మహిళ వెంట ఉన్నది అధికార పార్టీ కార్యకర్తలని, అందుకే బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు కూడా చేశారని అన్నారు. ఏది ఏమైనా టిఆర్ఎస్ నాయకులు చీర కాల్చి పెద్ద తప్పు చేశారని స్పష్టం చేశారు.

ఈ మీడియా సమావేశంలో విజయభాస్కర్ చారి, కురుమయ్య, పట్టణ అధ్యక్షుడు ఋషికేష్, ఆకుల ప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్, లస్కర్ నాయక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, సుభాష్ రెడ్డి, రమణ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రాజు నాయక్ వేణుగోపాల్ చంద్రశేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు..

జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది.

మనిషికి ఆపద వస్తే పది నిమిషాలు లేటుగా రావచ్చు...

జంతువుకు కష్టం వస్తే నిమిషం కూడా ఆలస్యం చేయను.

జంతు ప్రేమికులు కుమార్, రామలక్ష్మి దంపతుల సేవలు ప్రశంసనీయం.

ప్రభుత్వం తన సేవలను గుర్తించాలని జంతు ప్రేమికులు,ప్రజల డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ :సినిమాలో జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది అనే పాట చాలామందికి గుర్తు ఉండే ఉంటుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఎల్పి ఉదయ్ కుమార్, రామలక్ష్మి దంపతులు తమ జీవిత పరమార్ధాన్ని మూగ జంతువుల సేవలో గడుపుతూ తరిస్తున్నారు. వివరాల్లోకెళ్తే భద్రాచలం పట్టణానికి చెందిన ఎల్పి ఉదయ్ కుమార్ గుర్తించ టీవీ మెకానిక్. ఉదయ్ కుమార్, రామలక్ష్మి లకు మొదటి నుంచి జంతువులు, పక్షులపై అభిమానం కలిగింది .ఆ అభిమానంతో వాటికి ఏమైనా ప్రమాదం జరిగితే క్షణాల్లో ప్రత్యక్షమై ప్రధమ చికిత్స చేసి వెంటనే వెటర్నరీ వైద్యశాలకు తరలించి అవి నయం అయ్యేంతవరకు కంటి రెప్పల కాపాడుతూ ఉంటారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉదయ్ కుమార్ తన వృత్తిని కొనసాగిస్తూనే జంతువులకు, పక్షులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వాటిని సకాలంలో వైద్యం అందించి అవసరం అయితే తన ఇంట్లోనే ఆశ్రయం కల్పిస్తున్నారు. రహదారి, ఇతర ప్రాంతాలలో మూగ జీవాలు కనపడిన వాటిని ఇంటికి తీసుకువచ్చి ఏలోటు లేకుండా ఆహారం సమయానికి వైద్యం అందిస్తూ కన్నా బిడ్డల్లాగా చూసుకుంటున్నారు. ఇప్పటివరకు ఉదయ్ కుమార్ ఇంట్లో గ్రామ శునకాలు 50 వరకు ఉన్నాయంటే, మూగజీవాల పట్ల ఉదయ్ కుమార్, రామలక్ష్మి దంపతులకు ఉన్న వాత్సల్యం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఉదయ్ కుమార్ బయట తిరిగి ఆపదలో ఉన్న శునకాలను తీసుకువస్తే తన తన అర్ధాంగి రామలక్ష్మి వాటికి ప్రతిరోజు స్నానం చేపించి, మూడు పూటలా భోజనం వండి పెట్టటం మల మూత్రాలను శుభ్రం చేయటం నిత్యం జరిగే ప్రక్రియ. ఇంటిలో ఒక కుక్క ఉంటే వాటి మల మూత్రాలను శుభ్రం చేయాలంటేనే ఇబ్బంది పడే ఈ రోజుల్లో, 50 కుక్కలను పెంచి వాటికి ఆహారం, మల మూత్రాలను శుభ్రం చేయటమంటే మామూలు విషయం కాదు. ప్రతిరోజు 20 కేజీల అన్నం వండాలి. తిన్నాక వాటి మలాన్ని శుభ్రం చేయాలి .ఉదయ్ కుమార్ సేవ కార్యక్రమాల్లో తన అర్ధాంగి కూడా సహకరించటం నిజంగా ఆ గ్రామ సింహాలకు దేవుడిచ్చిన వరం. మూగ జీవాల కోసం ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకొని తన వృత్తి ద్వారా వచ్చిన డబ్బులతో వాటిని పోషిస్తున్నారు. కొన్ని సందర్భాలు స్థానికంగా సరైన వైద్యం అందకపోవడంతో, జంతు ప్రేమికుల ఆర్థిక సహకారంతో హైదరాబాద్, విజయవాడ నగరాలకు పంపి ప్రైవేట్ వైద్యం చేయించేవారు. దాతల సహకారంతో వెటర్నరీ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్, అంబు బ్యాగ్ ,పల్స్ మీటర్ అందించడం జరిగింది .కరోన సమయంలో పశు వులకు,కుక్కలకు ప్రతిరోజు రెండు పూటల ఆహారం అందించేవారు. వేసవి కాలంలో జంతువులకు,కోతులకు త్రాగేందుకు మంచి నీరు ఏర్పాటు చేసేవారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కుమార్ అంటే తెలియని వ్యక్తి లేరంటే ఆశ్చర్యం కలగక మానదు. 24/7లో 18 గంటలు మూగజీవాలు,పక్షులపైనే సమయం కేటాయిస్తారు. ఈ సేవను గత కొన్ని కొనసాగిస్తూనే తన కుటుంబ పోషణకు తన వృత్తిని కొనసాగిస్తున్నారు. మూగజీవాల పట్ల ఇంతటి సేవను కనబరుస్తున్న ప్రభుత్వం, అతని సేవలను గుర్తించడం లేదని జంతు ప్రేమికులు పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వం తరఫున సన్మానించాలని, జంతు ప్రేమికులు ప్రజలు కోరుతున్నారు.

ఆర్థిక సహాయం అందజేత

శుభ తెలంగాణ :గీసుగొండ మండలం ఎల్ కుర్తి గ్రామానికి చెందిన మైదం ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయన వెన్నెముక దెబ్బతిని కాళ్లు. చేతులు . చచుబడి. మంచానికి పరిమితం అయ్యాడు. ఈ విషయం తెలుసుకున. ఉబుంటు టీం వారు ఆర్థికంగా రూపాయలు. 5000 అదేవిధంగా రామ్మూర్తి స్నేహితుడైన ఎన్నారై అల్లూరి సునీల్. రూపాయలు. 5000 ఆర్థిక సహాయం అందించారు. స్థానికులు మంద రాజేందర్. మింటు. శ్రీకాంత్. సుమన్. తదితరులు పాల్గొన్నారు

ఘనంగా తట్టిఅన్నారంలో బోనాల ఉత్సవాలు..

కౌన్సిలర్ దేవడి గీతా వేణుగోపాల్ రెడ్డి..

అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారం 16వ వార్డు కౌన్సిలర్ దేవడి గీతా వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నం బోనాల పండుగను కాలనీవాసులందరూ ఒక కుటుంబ సభ్యులుగా అమ్మవారి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శుభ తెలంగాణ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల పరిధిలోని కిసాన్ నగర్ ఉన్నత పాఠశాల 1999- 2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా కిసాన్ నగర్ పాఠశాలలోని ఆవరణంలో విద్యార్థులు హరితహారం నిర్వహించారు. అనంతరం బాల్కొండ మండల కేంద్రంలోని పాండురంగ ఫంక్షన్ హాల్ లో సమ్మేళనం నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు దాదాపు 25 వసంతాల తర్వాత అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తమ మనోగతం, ఉపన్యాసాలు ఇచ్చారు .చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.కార్యక్రమములో భాగంగా ఉపాధ్యాయులను శాలువాలకు జ్ఞాపికలకు సత్కరించారు.ఇప్పుడు తమ మధ్యలేని కోల్పోయిన ఉపాధ్యాయులను, మిత్రులను సంస్మరణించుకున్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇటీవల బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామనికి చెందిన మిట్టపల్లి సంతోష్ రెడ్డి, విజయ దంపతుల కుమార్తె అయిన సుప్రియ రెడ్డి సివిల్ ఎస్సై నకు ఉత్తీర్ణత సాధించినందుకు ఆమెకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

టీయూడబ్ల్యూజేయు జర్నలిస్టు యూనియన్ ద్వితీయ మహాసభ

శుభ తెలంగాణ :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో టియుడబ్ల్యూజెయు జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ద్వితీయ మహాసభలకు హాజరైన కుమారి అంగోత్ బిందు, గౌరవ చైర్ పర్సన్, జిల్లా ప్రజా పరిషత్, మహబూబాబాద్ ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనది అని సమాజంలో ప్రజల సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టు సోధరులందరికి ద్వితీయ మహాసభల శుభాకాంక్షలు తెలుపుతూ ఈ జిల్లాలో ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని అలాగే చిన్న వయస్సు లోనే జెడ్పీ చైర్మన్ గా అవకాశం వచ్చినప్పటికీ నన్ను తమ బిడ్డ లాగ ఆదరించి జిల్లా అభివృద్ధిలో తనకు సహరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అలాగే జర్నలిస్టు సోదరులు వారి వారి సమస్యలను కూడా ప్రస్తావించారు .

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandrShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com